# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 519 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, బుధవారం.19 .11.2025 పేజీలు : 7 వెల : రూ.4










నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి




















# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 519 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాష్ జాదవ్, బుధవారం.19 .11.2025 పేజీలు : 7 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875





# అంగన్వాడి సరుకుల నాణ్యతపై మంత్రి సీతక్క సమీక్ష

**సరఫరాలో జాప్యంపై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం**
**జాప్యాన్ని సహించం..ఇదే చివరి అవకాశం**
**పద్ధతి మార్చుకోకపోతే.. మిమ్మల్ని మార్చుతాం**
**బెస్ట్ ప్రైస్ ఇస్తున్నాం..బెస్ట్ క్వాలిటీ ఇవ్వండి**



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 18**

హైదరాబాద్, వెంకలరావు నగర్‌లోని మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనరేట్‌లో అంగన్వాడి కేంద్రాలకు సరఫరా అవుతున్న కోడిగుడ్లు, పప్పు, మంచి నూనె, పాలు, ఇతర అవసరమైన సరుకులపై రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క జిల్లాల వారీగా సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారులు, సరఫరాదారులు, మిల్క్ సప్లయర్లు పాల్గొన్నారు. కోడి గుడ్లు, సరుకుల సరఫరా పరిస్థితులు, జాప్యాలు, నాణ్యత సమస్యలు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు.

సరుకుల సరఫరాలో జరుగుతున్న జాప్యం పై మంత్రి సీతక్క కఠినంగా తప్పుబట్టారు. "మాకు కారణాలు చెప్పకండి. అంగన్వాడి చిన్నారుల కోసం కోడి గుడ్లు పది రోజులకు ఒకసారి తప్పనిసరిగా సరఫరా కావాలి. సాకులు చెప్పి జాప్యం చేస్తే కాంట్రాక్టులు రద్దు చేస్తాం," అని ఆమె హెచ్చరించారు. చిన్నారుల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన, నిర్దిష్ట సైజు గుడ్లను సరఫరా చేయడం తప్పనిసరి అని కూడా అన్నారు. "చిన్న గుడ్లు, నాసిరకం గుడ్ల సరఫరా మహా పాపం," అని మంత్రి స్పష్టం చేశారు.

నాణ్యమైన ఫుడ్ సప్లై ప్రభుత్వ లక్ష్యం

మారుతున్న వాతావరణంలో గుడ్లు త్వరగా పాడవుతుండటంతో పది రోజులకు ఒకసారి సప్లై వ్యవస్థ తప్పనిసరి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అంగన్వాడి సిబ్బంది గుడ్ల నిల్వపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పిల్లల బరువు, ఎత్తు పెరగడానికి నాణ్యమైన ఆహారం అందించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. సరుకుల నాణ్యతలో లోపాలు కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె స్పష్టం చేశారు.

సమావేశంలో గుడ్ల సప్లై దారులు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. సంక్షేమ హాస్టల్స్‌తో కలిపి సరఫరా చేయడం వల్ల సమన్వయం కుదరక ఇబ్బందులు వస్తున్నాయని, కొన్ని సందర్భాల్లో అంగన్వాడి కేంద్రాలకు కేటాయించిన గుడ్లను హాస్టల్ నిర్వాహకులు ఒత్తిడి చేసి తీసుకుంటున్నారని వివరించారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపిస్తానని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.

మసాలా వస్తువుల నాణ్యతపై మంత్రి ఆగ్రహం

అంగన్వాడి కేంద్రాలకు సరఫరా అయ్యే జిలకర, ఆవాలు, పసుపు, ఉప్పు, కారం పొడి, చింతపండు వంటి వస్తువుల నాణ్యత ఆశించిన స్థాయిలో లేక పోవడాన్ని మంత్రి సీతక్క తీవ్రంగా పరిగణించారు.

"అంగన్వాడి కేంద్రాలకు రెస్టారెంట్ లుగా భావించి నాసిరకం వస్తువులు ఇస్తే అస్సలు సహించము. నాణ్యత లేని వస్తువులు పిల్లల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడతాయి" అని ఆమె హెచ్చరించారు.

ప్రభుత్వ సంస్థ ఆయిల్ ఫెడ్‌కు సరుకుల కాంట్రాక్టులు ఇచ్చినా నాణ్యత పరంగా ఆశించిన ఫలితాలు రాలేదని మంత్రి సీతక్క తెలిపారు. "ఆయిల్ ఫెడ్ నేరుగా రైతులు, మహిళా సంఘాల నుంచి ప్రొక్యూర్మెంట్ చేయాలి. లేదంటే అంగన్వాడి కేంద్రాలకు వస్తువుల సరఫరా కాంట్రాక్టులను నేరుగా మహిళా సంఘాలకు ఇస్తాము,"

అని మంత్రి స్పష్టం చేశారు. మహిళా సంఘాలను ప్రోత్సహించాలని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే సూచించినట్టు ఆమె తెలిపారు.

"ఇది మీ చివరి అవకాశం. నాసిరకం వస్తువులు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. పిల్లలు దేవుళ్లతో సమానం వారికి అందించే ఆహారంలో రాజీ ఉండదు."అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజా, టీజీ ఫుడ్స్ ఎండి చంద్రశేఖర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాభవన్‌లో నిజామాబాద్ జిల్లా ఇంఛార్జ్ మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన షూటర్ ఈషా సింగ్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 18**

25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ విభాగంలో భారత దేశ చరిత్రలో తొలిసారిగా బ్రాంజ్ మెడల్ సాధించి కొత్త రికార్డు సృష్టించిన నిజామాబాద్ బిడ్డ ఈషా సింగ్‌ను మంత్రి సీతక్క హృదయపూర్వకంగా అభినందించారు. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్, 10 మీటర్ల ఎయిర్ పిస్తోల్ టీమ్ ఈవెంట్‌లలో రెండు సిల్వర్ బిసి మెడల్స్ సాధించిన ఈషా ప్రదర్శనపై మంత్రి ప్రశంసలు కురిపించారు. 70 దేశాల నుంచి 720 మంది అథ్లెట్లు పాల్గొన్న వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత పతాకాన్ని ఎగురవేసిన ఈషా ప్రతిభను మంత్రి ప్రశంసిస్తూ, శాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో అంతర్జాతీయ పతకాలు సాధించాలని సీతక్క ఆశీర్వదించారు.

## మావోయిస్టులపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 18**

మావోయిస్టులతో దేశానికి, రాష్ట్రానికి ఏమైనా లాభం ఉందా? అర్బన్ నక్సల్స్ పైరవీలు చేసుకుంటూ ఆస్తులు పెంచుకుంటున్నారు అర్బన్ నక్సల్స్ పట్టణాల్లో జల్సాలు చేస్తుంటే, వాళ్ళని నమ్మి మావోయిస్టులు ప్రాణాలు కోల్పోతున్నారు – కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

## 'హిడ్మా' జాడ ఎలా కనిపెట్టామంటే.. ఎన్‌కౌంటర్ పై ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీపీ మహేష్ చంద్ర లడ్డా




**అల్లూరి జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 18**

అల్లూరి జిల్లా:మావోయిస్ట్ అగ్రనేత హిడ్మా ఎన్ కౌంటర్?పై ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీపీ మహేష్ చంద్ర లడ్డా మీడియాకు వివరాలను వెల్లడించారు. మావోయిస్ట్ అగ్రనేత హిడ్మా , అతని భార్య రాజేతో పాటు మరో నలుగురు మావోయిస్టులు ఈ ఎన్ కౌంటర్?లో చనిపోయినట్లు ఆయన తెలిపారు. మరో నలుగురు మావోలు కూడా పోలీసుల అదుపులో ఉన్నట్లు పేర్కొన్నారు. రంపచోడవరం పరిధిలోని మారేడు మిల్లి అటవీ ప్రాంతంలో పోలీసుల భారీ కూంబింగ్ నిర్వహించారని.. మంగళవారం ఉదయం మారేడుమిల్లి మండల ప్రాంతంలో మావోయిస్టులకు, పోలీసులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయని ఆయన తెలిపారు.

ఈ క్రమంలోనే.. మావోయిస్టుల నుంచి భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. కూంబింగ్ ఆపరేషన్లు ఇంకా కొనసాగుతున్నాయని, గత కొన్ని వారాలుగా.. ఏపీ-ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దు ప్రాంతాల దగ్గరలో మావోయిస్టుల కదలికలపై నిఘా వర్గాలు ప్రత్యేక దృష్టి పెట్టాయని వివరించారు. ఎన్‌కౌంటర్ స్పాట్ నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలు, పేలుడు పదార్థాల వివరాలను మహేష్ చంద్ర లడ్డా బయటపెట్టారు.

ఎన్ కౌంటర్ స్పాట్ నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలు:

రెండు AK-47లు

ఒక పిస్టల్

ఒక రివాల్వర్

ఒక సింగిల్ బోర్ నాటు తుపాకీ

స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలు, ఇతర వస్తువులు:

ఎలక్ట్రికల్ డిటోనేటర్లు

నాన్-ఎలక్ట్రికల్ డిటోనేటర్లు

**ఉగ్రవాదాన్ని ఉపేక్షించేది లేదు..**

మాస్కో : ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా ఉపేక్షించేది లేదని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. రష్యా రాజధాని మాస్కోలో మంగళవారం నిర్వహించిన షాంఘై సహకార సంస్థ (ఎస్‌సిఒ) మండలి 24వ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా భారత్ సహించదని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా ఎస్‌సిఒ సంస్థ ఉగ్రవాదం, వేర్పాటువాదం, తీవ్రవాదంకు వ్యతిరేకంగా ఏర్పడిందని గుర్తుచేశారు. గత కొంతకాలంగా ఉగ్రవాద చర్యలు పెరిగిపోతున్నాయని, ప్రపంచం దీనిపై దృష్టి పెట్టి పనిచేయాలని కోరారు. ఉగ్రవాదం నుండి తమ పౌరులను కాపాడుకోవడానికి భారత్ కృషి చేస్తుందని తెలిపారు. అయితే ఉగ్రవాదం, వేర్పాటువాదం, తీవ్రవాదం ప్రపంచానికి శత్రువులని, వాటిని తుదముట్టించడానికి ఉమ్మడి ప్రణాళిక ఉండాలని సూచించారు. ఉగ్రవాద కార్యకలాపాలు పెరుగుతున్న సమయంలో ఈ సమావేశానికి ప్రాధాన్యత ఉందని, ఎస్‌సిఒ సంస్థకు భారత్ మద్దతు ఉంటుందని చెప్పారు. అదే సమయంలో సైబర్ భద్రత, వ్యవస్థీకృత నేరాలు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా వంటి కీలక అంశాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. చైనా నాయకత్వంలోని షాంఘై సహకార సంస్థలో భారత్ 2005లో పరిశీలకుడిగా హాజరైంది. 2017లో పూర్తి సభ్యదేశంగా చేరింది. 2022, 2023 సంవత్సరాల్లో జరిగిన దేశ అధినేతల సమావేశాలకు భారత్ అధ్యక్షత వహించింది.

## రాష్టంలో నీ యూనివర్సిటీలను బలోపేతం చేయడంతో అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్టు తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 18**

తెలంగాణలో విద్యా ప్రమాణాలను పెంపొందించడంతో పాటు విద్యా వ్యవస్థను మరింత మెరుగ్గ మార్చాలన్న లక్ష్యానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి . రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని యూనివర్సిటీలను బలోపేతం చేయడంతో పాటు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఒక నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి సమక్షంలో ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ఎడ్యుకేషన్ అకాడమీ (iDEA) ఏర్పాటుకు సంబంధించి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ




(BRAOU), కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ (COL) మధ్య అవగాహన ఒప్పందం (MoU) కుదిరింది. కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ (COL) అధ్యక్షుడు, సీఈఓ ప్రొఫెసర్ పీటర్ స్కాట్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి పరస్పరం ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ ఒప్పందంతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిజిటల్ విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందనుంది. బోధన, అభ్యాసం, పరిశోధనలను మెరుగుపరచడానికి iDEA అత్యాధునిక డిజిటల్ హబ్‌గా పనిచేస్తుంది. టెక్నాలజీ ద్వారా నాణ్యమైన విద్య అందించేందుకు వీలు కలుగుతుంది. ఈ సమావేశంలో కామన్వెల్త్ ఆఫ్ లెర్నింగ్ (COL) అధ్యక్షుడు, సీఈఓ ప్రొఫెసర్ పీటర్ స్కాట్ ప్రభుత్వ సలహాదారు కేశవరావు , రావు బ్రా వో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి గారు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రైతులకు గుడ్ న్యూస్..రేపటి ( నవంబర్ 19) నుంచి పత్తి కొనుగోళ్లు షురూ..

**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 18**

రైతులకు గుడ్ న్యూస్ చెప్పారు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు. నవంబర్ 19 నుంచి పత్తి కొనుగోళ్ల ప్రారంభం అవుతాయని తెలిపారు. జిన్నింగ్ మిల్లర్ల సమస్యలపై , పత్తి రైతుల సమస్యలపై సీసీఐ సీఎండీ లలిత్ కుమార్ గుప్తా, జిన్నింగ్ మిల్లర్ల అసోషియేషన్ చర్చలు సఫలమయ్యాయని చెప్పారు.బి నవంబర్ 19 నుంచి యదావిధిగా పత్తి కొనుగోళ్ల జరుగుతాయని.. త్వరలోనే అన్ని జిల్లాలలో జిన్నింగ్ మిల్లులు ప్రారంభం అవుతాయని చెప్పారు. రైతులు ప్రతిపక్ష నాయకుల ఉచ్చులో పడొద్దని సూచించారు తుమ్మల. ప్రభుత్వం తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామని జిన్నింగ్ మిల్లర్లకు మంత్రి హామీ ఇచ్చారు. పత్తి కొనుగోళ్లలో సీసీఐ అమలు చేస్తున్న కఠిన నిబంధనలపై కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ అసోసియేషన్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ నవంబర్ 17 నుంచి పత్తి కొనుగోళ్లు నిలిపివేయాలని నిర్ణయించింది. కపాస్ కిసాన్ యాప్ స్లాట్ బుకింగ్ విధానం, ఎకరాకు కేవలం ఏడు క్వింటాళ్లను మాత్రమే కొనుగోలు చేయడం, అన్ని కొనుగోలు కేంద్రాలను ఒకేసారి ప్రారంభించకుండా దశలవారీగా తెరవడం వల్ల రైతులతో పాటు జిన్నింగ్ మిల్లులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని మిల్లర్లు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో పత్తి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై నవంబర్ 17న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తో మంత్రి తుమ్మల, జిన్నింగ్




మిల్లుల అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. సీసీఐ కొనుగోళ్లకు కేంద్రం విధించిన తేమ నిబంధనలను సడలించాలని, ఎకరానికి 7 క్వింటాళ్ల పత్తి మాత్రమే కొంటామన్న షరతును వెనక్కి తీసుకోవాలని కేంద్రానికి తుమ్మల విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో ఇవాళ మరోసారి సీసీఐ సభ్యులతో చర్చలు జరిపారు మంత్రి తుమ్మల. రాష్ట్రంలో ఈ వానాకాలం సీజన్లో 45.85 లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగైంది. కాగా, 27 లక్షల టన్నుల పత్తి పంట దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖ అంచనా వేస్తున్నది. ఇప్పటి వరకు సీసీఐ రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ల ద్వారా కేవలం 67వేల మంది రైతుల నుంచి 1.18 లక్షల టన్నుల పత్తి మాత్రమే కొనుగోలు చేసింది.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హర్షవర్ధన్ రెడ్డిని కలిసిన ఆర్యవైశ్య సంఘం



మహబూబాబాద్ జిల్లా, సిరోలు నవంబర్ 18(నివాస్ న్యూస్) మండల కేంద్రం లో మండల ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు నిర్వహించి అధ్యక్షుడిగా ప్రతాపని పుల్లయ్య ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి ఆర్యవైశ్య సంఘం వారికి మండలంలో మీ సంఘం తరఫున వ్యాపార సేవ ఆధ్యాత్మిక తను పెంపొందించుటకు సహాయ పడాలని, ప్రభుత్వం చిరు వ్యాపారుల కుటీర పరిశ్రమలకు ఇచ్చే సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని, ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు అకౌంటింగ్, బుక్ కీపింగ్ వంటి కోర్సులలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడ%శీ%తో పాటు మండల ప్రజలలో ఆరోగ్య సమతుల్యం కొరకు యోగా శారీరక వ్యాయామ శిక్షణ తరగతులు నిర్వహించాలని వాటి నిర్వహణకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలుపుతూ మండల ఆర్యవైశ్య సంఘం నాయకులకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలుపుతూ మండల ఆర్యవైశ్య సంఘం నాయకులకుపలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం శిరోలు మండల అధ్యక్షులు ప్రతాపని పుల్లయ్య, ఉపాధ్యక్షులు కాశిపాటి, వీమిశెట్టి రంగయ్య, కాసర్యదర్శి గర్రెపల్లి కోటయ్య, కోశాధికారి కొండిలే శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు శ్రీను బాస్కర్, కొత్త వెంకన్న, ఎకయ్య మల్లయ్య, శ్రీను, గర్రెపల్లి శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాల బస్సు జాత కు గణ స్వాగతం పలకాలి

### నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆత్మ కమిటీ చైర్మన్



**కురవి నవంబర్ 18 ( నివాస్ న్యూస్):**

సిపిఐ శతాబ్ది ఉత్సవాల ప్రచార బస్సు జాతాకు ఘన స్వాగతం పలికి జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు డోర్నకల్ మున్సిపల్ కేంద్రం అశోక్ భవన్ లో జరిగిన సిపిఐ మండల కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్రహౌహౌఉద్యమంలో భాగస్వామ్యం వహించి, స్వాతంత్ర అనంతరం అనేక సంస్థానాలను భారత్ లో విలీనం చేయడానికి సమరశీల ఉద్యమాలు కొనసాగించి, పాలకవర్గాలు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటాలు కొనసాగిస్తూ, అణగరిన వర్గాలకు ఎన్నో హక్కులు సాధించి పెట్టిన శ్రమజీవుల పార్టీగా వందేళ్ళ ఉత్సవాలను డిసెంబర్ 26న ఖమ్మం లో లక్షలాది మదితో జరుపుకుంటున్నహౌహౌసందర్భంగా జోడేఘాట్ లో ప్రారంభమైన ప్రచార బస్సు జాత ఈ నెల 21న డోర్నకల్ పట్టణానికి చేరుకుంటున్న సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని కోరారు ఈ సమావేశం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నెల్లూరి నాగేశ్వర్ రావు, మండల కార్యదర్శి తురక రమేష్, టౌన్ కార్యదర్శి జన్నే స్వామి, కే ప్రబేష్, బి మల్లికార్జున్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు యాంటీ నార్కోటిక్ డ్రగ్ వారియర్ కావాలి

### జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.నషా ముక్తా భారత్ అభియాన్ 5 ఏళ్ల సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ చేశారు.

ఎస్పీ సూచనలు:

బీట్ స్థాయిలో యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమాలు

స్కూళ్లు–కాలేజీలలో “డ్రగ్ ఫ్రీ క్యాంపస్”

యువతలో డ్రగ్ వినియోగం గుర్తిస్తే కౌన్సెలింగ్

డ్రగ్స్ సరఫరాపై కఠిన నిఘా

ప్రజల్లో “డ్రగ్స్ కి నో చెప్పండి” సందేశం


## పొగమంచుతో వాహనదారులు జాగ్రత్త ఎస్పీ డాక్టర్ వినీత్



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.చలికాలం తెల్లవారుజామున దట్టమైన పొగమంచు ఉంటుందని వాహనదారులు జాగ్రత్తగా నడపాలని నారాయణపేట ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. పొగమంచు కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించవని, వాహనాలు నెమ్మదిగా నడపాలని సూచించారు. చిన్నపాటి నిర్లక్ష్యం చేసిన, అజాగ్రత్తగా ఉన్న పెద్ద ప్రమాదాలకు దారితీయవచ్చు చెప్పారు. హెడ్ లైట్లను బీమ్లో ఉంచి ఫాగ్ లైట్లు వాడాలని సూచించారు. ఏకాగ్రతతో వాహనాలు నడిపించాలని చెప్పారు.

## వైన్స్ షాప్ నిబంధనల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలని జీవన్ రెడ్డి డిమాండ్







నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారం నవంబర్ 18 నాగారం మున్సిపాలిటీ పరిధిలోని కనకదుర్గ వైన్స్ పక్కనే 100 మీటర్ల దూరంలోనే పాఠశాల ఉన్నందున విద్యార్థులు తీవ్ర అసౌకర్యాలు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైన్స్ షాప్ మెయిన్ రోడ్డుపైనే ఉండడంతో పార్కింగ్ స్థలం లేకపోవడం, దాని ఫలితంగా వైన్స్‌కు వచ్చే వాహనాలు ప్రధాన రోడ్డుపైనే నిలపడం వల్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోందని ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నియమ నిబంధనలను ఉల్లంఘిస్తూ వైన్స్‌ను అనుమతించడం పూర్తిగా తప్పు అని పేర్కొంటూ, నాగారం నివాసి జీవన్ రెడ్డి మంగళవారం రోజు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ వినతిలో వైన్స్ షాప్ పాఠశాలకు అతిచేరువులో ఉండటం, రోడ్డు రూల్స్‌కు విరుద్ధంగా వాహనాలు నిలిపివేయడం, ప్రజా భద్రతకు ముప్పు ఏర్పడుతున్న అంశాలను ప్రస్తావిస్తూ, నియమాలకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన కనకదుర్గ వైన్స్ లైసెన్స్‌ను వెంటనే రద్దు చేయాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక ప్రజలు కూడా ఈ సమస్యపై స్పందిస్తూ విద్యార్థుల భద్రతను దృష్టిలో పెట్టుకుని ఎక్సైజ్ శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ప్రకృతి హరిత దీక్షరాలు చీమల వైష్ణవి ని అభినందించిన ఎం వి ఐ సంగం.వెంకట పుల్లయ్య



**నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి**

ప్రపంచ పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటుతూ వాటిని సంరక్షిస్తున్న 4వ తరగతి చదువుతున్న విద్యార్థిని చిరంజీవి చీమల వైష్ణవి 2వ తేదీ అక్టోబర్ 2023వ సంవత్సరంలో ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు, ప్రధాని నరేంద్ర మోడీ చే మన్ కీ బాత్ లో ప్రశంసలు అందుకున్న కె ఎన్ రాజశేఖర్ నుండి ప్రకృతి హరిత దీక్ష తీసుకున్నారు. నాటి నుండి మొక్కలు నాటుతూ, మొక్కలను బహుమతిగా అందిస్తూ ఎందరో చిన్నారులకు స్ఫూర్తిగా ఉంటూ తల్లి స్వాతి కూడా ప్రకృతి ప్రేమికుడు కె ఎన్ రాజశేఖర్ నుండి ప్రకృతి హరిత దీక్ష తీసుకొని మొక్కలు నాటడం చూసి పలువురు అభినందిస్తున్నారు. ప్రతి ఒక్కరూ వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రకృతి హరిత దీక్ష తీసుకొని మొక్కలు నాటాలని కోరుతూ..ఈ సందర్భంగా సంగం వెంకట పుల్లయ్య, ప్రకృతి ప్రేమికుడు బాలు నాయక్ తదితరులు అభినందించారు.

## మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం : కురవి ఎస్సై గండ్రాతి సతీష్.





కురవి నవంబర్ 18(నివాస్ న్యూస్) : మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమవుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమిష్టిగా కృషి చేయాలని కురవి ఎస్సై గండ్రాతి సతీష్ అన్నారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం కురవి సెంటర్ లో ప్రజలకు మాదకద్రవ్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ.., గంజాయి,ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కు అలవాటుపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి సిద్ధంగా ఉన్నామని,డ్రగ్స్ సరఫరా చేసినట్లు అనుమానం వస్తే వెంటనే మాదృష్టికి తీసుకురావాలని వారి పేర్లు గొప్యంగా ఉంచుతామని చెప్పారు.

మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని కోరుతూ ప్రజలతో ప్రమాణం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అవేరే మోహన్ రావు, మండల ఉపాధ్యక్షులు,ఆలయ ధర్మకర్త బాలగాని శ్రీనివాస్,నల్లెల బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నిమ్మలగంటి కృష్ణమూర్తి,దడిగల నరసయ్య,పోలీస్ సిబ్బంది గాడిపెల్లి అనిత,హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య,వీరన్న,సుధాకర్ లు,ఆటో యూనియన్ సభ్యులు బోడ లచ్చు,నాగబాబు, పాశం సంపత్, లక్ష్మణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పత్తి రైతులపై విధించిన ఆంక్షలు వెంటనే ఎత్తివేయాలి

### మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహా గౌడ్ డిమాండ్



నివాన్ న్యూన్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పత్తి రైతుల పై విధించిన ఆంక్షలు వెంటనే వ్యక్తివేయాలని టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహా గౌడ్ పట్టణ అధ్యక్షుడు చిన్న హనుమంతుడు డిమాండ్ చేశారు కారము మాజీ శాసనసభ్యులు చిట్టెం రావెమ్మాహన్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పత్తి రైతుల దగ్గర ఎకరానికి 7 క్వింటాల్ మాత్రవే కొనుగోలు చేయడము సరైనది కాదని 12 క్వింటాల వరకు ఎకరానికి కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు 8 శాతం నుంచి 12 శాతం వరకు పెంచడం సరైన పద్ధతి కాదన్నారు సిసిఐ ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో అస్తవ్యస్తంగా కొనుగోలు చేయడం జరుగుతుందని దీని వలన రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు జిన్నింగ్ మిల్లు యజమానులు చెప్ప చేయకుండా సమ్మె చేయడం వలన రైతులు గత రెండు మూడు రోజుల నుంచి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు మిల్లు యజమానులతో మాట్లాడి వెంటనే పత్తి కొనుగోలు డిమాండ్ చేశారు దాదాపు రెండు రోజుల నుంచి రైతులు మిల్లుల వద్ద ట్రాక్టర్ల ద్వారా పత్తిని తీసుకొచ్చి కొనుగోలు చేయకపోవడం రైతులు రాత్రి భవన్లో రోడ్లపైనే ఆపల కాసే పరిస్థితి దాపరించిందని అన్నారు కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించినప్పటికీ రైతులకు పత్తికి ధర పెంచలేదని దేశం 10 వేలు మద్దతు ధరలను కల్పించాలని వారు డిమాండ్ చేశారు సిసిఐ ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో ఎక్కడ కూడా సక్రమంగా కొనుగోలు చేయడం లేదని దళారి వ్యవస్థ చేసుకోవడం వలన రైతుకు కేవలం ఆరు నుంచి ఏడు వేల రూపాయల వరకే క్వింటాల్ కు పలకడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో 10 సంవత్సరాల్లో రైతులు రోడ్లపైకి వచ్చిన దాఖలాలు లేవని బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో రెండు సంవత్సరాల నుంచి రైతులు రోడ్లపై కొచ్చే దయానీయ స్థితి నెలకొందని వారు విమర్శించారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్న ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి పత్తి రైతుల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిలబడి ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వారు హెచ్చరించారు ఈ సమావేశంలో మునిసిపల్ మాజీ కౌన్సిలర్ అన్వర్ హుస్సేన్ శివారెడ్డి చందాపురం అశోక్ కుమార్ గౌడ్ మనన్ జుట్ల సాగర్ అనీల్ ఎలిగండ్ల బాలప్ప తదితరులు పాల్గొన్నారు

## ఐటీడీఏ భద్రాచలం జోనల్ స్థాయి గిరిజన క్రీడల వేడుక ఘనంగా ప్రారంభం





**నివాస్ న్యూస్ పాల్వంచ**

ఐటీడీఏ భద్రాచలం జోనల్ స్థాయి గిరిజన క్రీడలు ఈరోజు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి గిరిజన సంక్షేమ అధికారి జి.అశోక్ అధ్యక్షత వహించగా, గిరిజన అభివృద్ధి ప్రాజెక్టు అధికారి బి.రాహుల్, భద్రాచలం ప్రజాప్రతినిధి చల్ల వెంకట్రావు, అశ్వరావుపేట ప్రజాప్రతినిధి జారె ఆదినారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రాజెక్టు అధికారి రాహుల్ మాట్లాడుతూ గిరిజన పాఠశాలల్లో క్రీడలను మరింత ప్రోత్సహించేందుకు ఈ సంవత్సరం నూతన క్రీడలైన సాఫ్ట్‌బాల్, ఫుట్బాల్, వెయిట్ లిఫ్టింగ్ బరువెత్తుగత్తె వంటి విభాగాలను ఎంపిక చేసిన ఆశ్రమ పాఠశాలల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రతిభావంతులను గుర్తించి రాష్ట్ర స్థాయి సాయి క్రీడల్లో పాల్గొనే విధంగా ప్రత్యేక శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. గిరిజన విద్యార్థులు భవిష్యత్తులో దేశస్థాయి, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు పాఠశాల దశ నుంచే క్రీడా సాధనను బలపరచాలని సూచించారు.

అశ్వరావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ మాట్లాడుతూ : క్రీడలు మనసుకు ఉల్లాసాన్ని, శరీరానికి శక్తిని ఇస్తాయని, గెలుపు – ఓటములను సమానంగా స్వీకరించే క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి అన్నారు. అనంతరం అతిథులు బాలక్రీడలను,సంప్రదాయ విలువిద్యా క్రీడలను ప్రారంభించారు.ఖమ్మం, వైరా, దుమ్ముగూడెం, మణుగూరు, పాల్వంచ, దమ్మపేట,ఇల్లందు 7జోన్ల విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా డిడి విజయలక్ష్మి,క్రీడా అధికారి బొల్లి గోపాలరావు, దమ్మపేట ఎ టి డి ఓ చంద్రవెూహన్,ఇల్లందు ఎటిడిఓ మరియు జిసిడిఓ మంగతాయారు,ఏ ఎస్ ఓ లు కోమరం వెంకటనారాయణ, నాగేశ్వరరావు, రాంబాబు, శంకర్ ,సీనియర్ పి డి లు బుగ్గ వెంకటేశ్వర్లు,ఏ.శ్రీనగేశ్, బాలసుబ్రమణ్యం,హరికృష్ణ, సైదులు, నరసయ్య, వీరాంజి, హర్జా, సక్రాం, ప్రసాద్, మోతిలాల్,పిఈటి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగిన గ్రంథాలయ వారోత్సవాలు

నరసాపురం : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల ఆశక్తి చూపాలని శాస్త్రవేత్త సుబ్బారావు తెలిపారు. మంగళవారం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు సాహిత్య, క్రీడాపోటీలు నిర్వహించారు. చెస్ పోటీల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఆట ఆడటం వల్ల విద్యార్థుల్లో మేధాశక్తి మరింత పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో లైబ్రరీ అధికారి కుమారి, సుదీర్మోహన్, భాస్కర్ గణేష్, చిట్టిబాబు, సమత సత్యనారాయణ, సూర్యంబాబు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆరవ రోజు మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారి వి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రనంలో వివిధ పాఠశాలల నుండి సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. 6, 7 తరగతులకు పర్యావరణ కాలుష్య నివారణ, వ్యాసరచన, 8, 9, 10 తరగతుల విద్యార్థులకు నేను నా దేశం అనే వ్యాచరచన పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణీతలుగా గరికపాటి బాపయ్య శర్మ, ప్రతి వీరాస్వామి, ఎవి. లక్ష్మణరావు, ఎ.జనార్ధన్ రావు, ఎ.జాను బాబు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర టీఎస్‌జెన్‌కో గిరిజన లైజన్ అధికారిగా ఎడిఇ మాలోత్ రమేష్‌నాయక్



నివాస్ న్యూస్ పాల్వంచ

తెలంగాణ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీ జన్కో)లో గిరిజన వర్గాల రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు, సమస్యల పరిష్కారం, సంబంధిత అంశాలను పర్యవేక్షించేందుకు లైజన్ అధికారులుగా నియమిస్తూ.. కార్పొరేషన్ తాజా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకాల్లో భాగంగా టీజీ జన్కో వివిధ విభాగాలకు ముగ్గురు ఇంజినీర్లను నియమించింది. హెడ్క్వార్టర్స్, థర్మల్ పవర్ స్టేషన్లు, హైడెల్ పవర్ ప్రాజెక్టుల స్థాయిలో గిరిజన రిజర్వేషన్ల అమలును సమర్థవంతంగా పర్యవేక్షించే బాధ్యత వీరిపై ఉండనుంది. ఈ నేపథ్యంలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ (ఏ డీ ఈ – సేఫ్టీ, కేటీపీఎస్ 7వ దశ) నందు పని చేస్తున్న యం. రమేష్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని థర్మల్ పవర్ స్టేషన్లకు లైజన్ అధికారిగా నియమించబడ్డారు. ఈ ఉత్తర్వులను టీజీఎన్కో డైరెక్టర్ ( హెచ్ ఆర్ మరియు ఐ ఆర్) ఎస్.వి. కుమార్ రాజు జారీ చేశారు. ఈ మేరకు గిరిజన ఉద్యోగ సంఘాల నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు

## మానవత్వం చాటుకుంటున్న విజయ్ బ్లడ్ బ్యాంక్ వెల్ఫేర్ అసోసియేషన్.

### పేదలకు దుప్పట్లు,ఆహారం పంపిణీ:విజయ్ బ్లడ్ బ్యాంక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ వి.వి.విజయ్



నివాస్ న్యూస్ మంచిర్యాల

విజయ్ బ్లడ్ బ్యాంక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ వి.వి.విజయ్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా మంచిర్యాల పట్టణంలో చలికి, ఆహారానికి ఇబ్బంది పడేవారికి దుప్పట్లు,ఆహార పదార్థాలు అందించి దాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇలానే అనాథలకు,వికలాంగులకి ఇలాంటి వారికి సహాయం చేయడం ఎంతో సంతోషంగా ఉంది. ఇది ఇలానే మునుముందు రోజులలో విజయ్ బ్లడ్ బ్యాంక్ టీమ్ సభ్యులు ద్వారా ఇంకా ఎక్కువ మందికి సహాయం అందిస్తామని చెప్పడం జరిగింది. ఈ సేవా కార్యక్రమాలు విజయవంతంగా జరిగినందుకు విజయ్ బ్లడ్ బ్యాంక్ టీమ్ సభ్యులకు ఫౌండర్ విజయ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విజయ్ బ్లడ్ బ్యాంక్ ఫౌండర్ విజయ్ మరియు టీం సభ్యులు సందీప్,మహేష్, సంజీవ్,సురేందర్,కిరణ్, నాగరాజు,శంకర్,ప్రవీణ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సైక్లింగ్. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు.



నివాయిస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.శ్రీ సత్య సాయి భగవాన్ నవంబర్ 23 జన్మ దినాన్ని పురస్కరించుకొని ,సత్యసాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో మక్తల్ పట్టణంలో బాలురకు 10 కిలోమీటర్ల రోడ్డు స్పీడ్ సైక్లింగ్ పోటీలను జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో ఈ నెల 18న కొత్త గార్లపల్లి రోడ్డులో నిర్వహించారు. ఈ సైకిల్ పోటీలలో 120 మంది బాలురు పాల్గొన్నారని సేవ సమితి ప్రధాన కార్యదర్శి బి .భాస్కర్ తెలిపారు. ఈ సైకిల్ పోటీలలో 14 సంవత్సరాల లోపు బాలురు క్రీడా ప్రతిభను చాటి :-భరత్ ,బాలకృష్ణ, ఆంజనేయులు ,అజయ్, శ్రీహరి, అలాగే 17 సంవత్సరాల్లోపు బాలురు:- నరేందర్, గురు చరణ్, రోహిత్, మంజునాథ్, భగవత్ క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి, రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికయ్యారని బి.గోపాలం తెలిపారు. వీరు డిసెంబర్ రెండవ వారం రంగ రంగారెడ్డి జిల్లాలో జరుగు రాష్ట్ర స్థాయి సైకిల్ పోటీలో పాల్గొంటారని బిగోపాలం తెలిపారు. గెలుపొందిన విజేతలకు ఈనెల 23న శ్రీ సత్య సాయి మందిరంలో బహుమతులు అందజేస్తామని బి. భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు దామోదర్, వెంకటేష్. మహేష్, సభ్యులు గోపాల్ గౌడ్, వెంకటేష్, సురేందర్, పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటిలో విద్యార్థి మృతి కారకులపై చర్యలు తీసుకోవాలి

గుంటూరు : శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల ట్రిపుల్ ఐటిలో బీ.టెక్ (ఈఈఈ) మూడవ సంవత్సరం విద్యార్థి ప్రత్తిపాటి సృజన్ మృతి ఘటనలో బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక శంకర్ విలాస్ సెంటర్ నుండి లాడ్జి సెంటర్ వరకూ మంగళవారం క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు కొట్టి చంపి, ఫ్యాన్‌కు ఉరివేసి, ఆత్మహత్యగా చిత్రీకరించారని, దీనిపై విద్యాశాఖ మంత్రి ఇంత వరకూ స్పందించకపోవటం బాధాకరమని అన్నారు. ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి సత్వరం స్పందించాలని కోరారు.

## పత్తి రైతుల సమస్యలపై బీఆర్ఎస్ పోరుబాట కేసముద్రం మార్కెట్



హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 18

కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ను సందర్శించిన మాజీ మంత్రులు, తన్నీరు హరీష్ రావు,సత్యవతి రాథోడ్,ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ మలోత్ కవిత,మాజీ ఎమ్మెల్యే లు బాణోత్ శంకర్ నాయక్,రెడ్యానాయక్, నాయకులు రాకేష్ రెడ్డి,కుడితి మహేందర్ రెడ్డి, భరత్ చందర్ రెడ్డి,నీలం దుర్గేష్,ఊకంటి యాకుబ్ రెడ్డి,మహబూబ్ పాషా,తదితరులు

## పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 18

మంత్రి నారా లోకేష్ కు ఘనస్వాగతం పలికిన టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, టీడీపీ కార్యకర్తలు రాత్రికి పుట్టపర్తిలోనే బస చేయనున్న మంత్రి నారా లోకేష్ రేపు శ్రీ సత్యసాయి శతజయంతి వేడుకల్లో పాల్గొననున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొననున్న ప్రధాని నరేంద్ర మోదీ

## శబరిమలకు పోటెత్తిన భక్తులు కి.మీ మేర క్యూ



హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 18

శబరిమల అయ్యప్ప ఆలయానికి భక్తులు పోటెత్తుతున్నారు. నిన్నటి నుంచి దర్శనాలు ప్రారంభం కావడంతో వేలాదిగా భక్తులు తరలివస్తున్నారు. కి.మీ వరకు క్యూ ఉండటంతో దర్శనానికి 115 గంటల సమయం పడుతోంది. సరైన సౌకర్యాలు లేక భక్తులు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## విజయవాడ మావోయిస్టులు తలదాచుకున్న భవన యజమాని కోసం పోలీసుల ఆరా.




విజయవాడ నివాస్ న్యూస్ నవంబర్ 18

ఇంటి యాజమాని నెలన్నర నుంచి విదేశాల్లో ఉంటున్నట్లు సమాచారం. 10 రోజుల క్రితం మావోయిస్టులు వచ్చినట్లు పోలీసుల అనుమానం. కూలీ పనుల కోసం వచ్చామని భవనంలో అద్దెకు ఉంటామన్న మావోయిస్టులు. వాచ్‌మెన్‌పై ఒత్తిడి తీసుకొచ్చి భవనంలోకి ప్రవేశించిన మావోయిస్టులు. వాచ్‌మెన్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్న పోలీసులు.

## హిజ్రాలలో వర్గ పోరుఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న హిజ్రా



హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 18

హైదరాబాద్ బోరబండలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. తమ వర్గానికి చెందిన ఓ హిజ్రా కేసుల పేరిట వేధిస్తోందంటూ కొంతమంది హిజ్రాలు రోడ్డుపైకి వచ్చి ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలోనే ఆవేశానికి లోనైనా ఓ హిజ్రా ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుంది. దీంతో ఒక్కసారిగా అక్కడ భయానక వాతావరణం ఏర్పడింది. ముగ్గురు హిజ్రాలతో

పాటు పోలీసులకూ గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించారు.

## హైదరాబాద్ లో పెరుగుతున్న విడాకుల కేసులు!

హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 18యువత చిన్న సమస్యలు, గొడవలకే విడాకులు తీసుకుంటోంది. ఈ కల్చర్ హైదరాబాద్లో పెరుగుతోంది. ఫ్యామిలీ కోర్టుల్లో ప్రతినెలా సుమారు 250 విడాకుల కేసులు నమోదవడం ఆందోళన కలిగిస్తోంది. 25 - 35 ఏళ్ల మధ్య ఉన్న జంటలు చిన్న కారణాలకే డివోర్స్ తీసుకుంటున్నట్లు సమాచారం. యువ జంటలు సహనం, సర్దుబాటు, కమ్యూనికేషన్కు ప్రాధాన్యత ఇచ్చి చిన్న సమస్యలకే కోర్టు మెట్లెక్కకుండా వివాహ బంధాన్ని కాపాడుకోవాలని నిపుణులు కోరుతున్నారు.




## ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి సూచనలమేరకు



ఏటూరు నాగారం మండలం నివాస్ న్యూస్ నవంబర్ 18

ఏటూరునాగారం పి ఏ సి ఎస్ గోగుపెల్లి-శివపూర్ గ్రామం లోని ధాన్యం కొనుగోలు సెంటర్ ను ప్రారంభించిన ములుగు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్ది రాజబాబు రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు ఈ కార్యక్రమం లో గ్రామస్తులు, రైతులు,అజ్మాత్ తదితరులు పాల్గొన్నారు...

## వాహన ఫిట్నెస్ ఫీజులు 10 రెట్లు పెంపు



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 18

వాహనాల ఫిట్నెస్ ఫీజుకు కేంద్రం మూడు (10-15 ఏళ్లు, వ 15-20, 20-25) స్లాబులు తీసుకొచ్చింది. వాటిని బట్టే ఫీజు ఉంటుంది. 20ఏళ్లు పైబడిన వాహనాలకు 10రెట్లు పెంచింది. ట్రక్కులు/బస్సులకు రూ.25వేలు, మీడియం కమర్షియల్ వాహనాల(MCV)కు రూ.20 వేలు, లైట్ కమర్షియల్ వాహనాల(LCV)కు రూ.15వేలు, త్రీ వీలర్స్కు రూ.7వేలు, బైకులకు రూ.2వేలు చేసింది. 15 ఏళ్లలోపు బైకులకు రూ.400, LMVకు రూ.600, MCVకు రూ.1000గా నిర్ణయించింది.

## రూ.1లక్ష లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిన సర్వేయర్



హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 18

హైదరాబాద్ – సికింద్రాబాద్ ఎమ్మార్వో కార్యాలయంలో రూ. 1 లక్ష లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సర్వేయర్ కిరణ్, అతని సహచరుడు భాస్కర్ ఇద్దరు ఉద్యోగులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని, అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు.

## పోలీస్ స్టేషన్ గోడ దూకి పారిపోయిన ఎస్ఐ.. మెదక్ జిల్లాలో సంచలన ఘటన




మెదక్ జిల్లా నివాస్ న్యూస్ నవంబర్ 18

మెదక్ నవంబర్ 18: మెదక్ జిల్లా టేక్మాల్ పోలీస్ స్టేషన్లో ఒక వింతైన ఘటన చోటుచేసుకుంది. సాక్షాత్తూ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ తన పోలీస్ స్టేషన్ గోడ దూకి పారిపోయాడు. ఒక కేసుకు సంబంధించి రూ. 20వేలు లంచం తీసుకుంటుండగా, ఎస్ఐ రాజేష్ ఏసీబీకి పోలీస్ స్టేషన్లో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. దీంతో అతడ్ని ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్న సమయంలో అక్కడి నుంచి పరుగు లంకించుకున్నాడు. ఏసీబీ అధికారుల నుంచి తప్పించుకుని పోలీస్ స్టేషన్ నుంచి బయటకి పారిపోయాడు. దీంతో ఎస్ఐ రాజేష్‌ని వెంబడించి, చివరికి ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అయితే, ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఎస్సై రాజేష్ .. ఏసీబీకి చిక్కడంతో స్థానికులు సంబరాలు చేసుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు పెద్ద సంఖ్యలో చేరుకున్న స్థానికులు.. పోలీస్ స్టేషన్ ముందు టపాసులు కాల్చారు..


## తిరుమల : 8 లక్షల మందికి వైకుంఠ ద్వార దర్శనం టోకన్లు.




తిరుమల నివాస్ న్యూస్ నవంబర్ 18

10 రోజుల్లో 182 గంటల దర్శన సమయంలో 164 గంటలు సామాన్య భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం.మిగతా 7 రోజుల్లో 15 వేల చొప్పున ఆన్ లైన్ లో ప్రత్యేక దర్శన టికెట్లు.. రోజుకు వెయ్యి చొప్పున శ్రీవాణి టెకెట్లు ఆన్ లైన్ లో విడుదల.స్వయంగా వచ్చే ప్రొటోకాల్ ప్రముఖులకు మినహా సిఫార్సు లేఖలపై మిగిలిన 7 రోజులు దర్శనాలు రద్దు. అమరావతి శ్రీవారి ఆలయంలో రెండో ప్రాకారం నిర్మాణానికి సీఎం చేతుల మీదుగా 27వ తేది భూమి పూజ. పరకామణి కేసులో బాధ్యులను కఠినంగా శిక్షించాలని బోర్డు నిర్ణయం : టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు

## సినీ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి పై పోలీసులకు ఫిర్యాదు చేసిన రాష్ట్రీయ వానరసేన



హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 18

ఇటీవల వారణాసి చిత్రం కార్యక్రమంలో హనుమంతుడిపై రాజమౌళి చేసిన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలు దెబ్బ తీసే విధంగా ఉన్నాయని సరూర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన రాష్ట్రీయ వానరసేన రాజమౌళిపై కేసు నమోదు చేసి భవిష్యత్తులో ఎవరూ హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేయకుండా ఉండేలాగా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరిన రాష్ట్రీయ వానరసేన సంఘం సభ్యులు.

## శ్రీ సత్యసాయిసత్య సాయి బాబా శతజయంతి వేడుకలు




పుట్టపర్తి నివాస్ న్యూస్ నవంబర్ 18

నేడు పుట్టపర్తికి గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మంత్రులు నారా లోకేష్, అనగాని, పయ్యావుల కేశవ్, అనిత, సత్యకుమార్ .. వీఐపీల తాకిడితో పుట్టపర్తిలో భారీ భద్రత ఏర్పాటు

## అమరావతి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు శుభవార్త.




అమరావతి నివాస్ న్యూస్ నవంబర్ 18

స్పౌజ్ గ్రౌండ్స్ పై అంతర్ జిల్లా బదిలీలకు ప్రభుత్వం అనుమతి.. బదిలీకి అర్హతలు, మార్గదర్శకాలతో జీవో విడుదల చేసిన ప్రభుత్వం. పారదర్శకంగా బదిలీలు చేసేందుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశాలు.. బదిలీ దరఖాస్తును ఆన్‌లైన్ ద్వారా సమర్పించాలని ఆదేశం. ఉద్యోగి వినతి, అర్హత మేరకు బదిలీలు చేయాలని స్పష్టం చేసిన ప్రభుత్వం.. నవంబర్ నెలాఖరుకు బదిలీ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశం. బదిలీల షెడ్యూల్ ను GSWS డైరెక్టర్ సిద్ధం చేసి తెలపాలని ఆదేశం.. ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ కార్యదర్శి కాటమనేని భాస్కర్.

## హైదరాబాద్‌లో పెను విషాదం నింపిన సౌదీ బస్సు ప్రమాదం




హైదర్ బాద్ నివాస్ న్యూస్ నవంబర్ 18

విద్యానగర్?కు చెందిన నసీరుద్దీన్ కుటుంబంలో 18 మంది మృతి.. మృతుల్లో నసీరుద్దీన్, భార్య, ఇద్దరు కుమారులు, కోడళ్లు, ఆరుగురు చిన్నారులు.. నసీరుద్దీన్ రైల్వే రిటైర్డ్ ఉద్యోగి.. వచ్చే వారం హైదరాబాద్‌కి రావాల్సి ఉంది.. ఎంబసీ, విదేశాంగ మంత్రులతో ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతోంది.. 18 మంది అంత్యక్రియలు మక్కాలోని మదీనాలోనే జరుగుతాయి.. అక్కడే జరపమని ప్రభుత్వానికి చెప్పాం: నసీరుద్దీన్ బంధువులు.

## సచిన్ టెండూల్కర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన మంత్రి లోకేష్



పుట్టపర్తి నివాస్ న్యూస్ నవంబర్ 18

పుట్టపర్తిభగవాన్ సత్య సాయిబాబా సెంటినరీ ఉత్సవాల్లో పాల్గొనేందుకు పుట్టపర్తి చేరుకున్న ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ ను రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సచిన్ ను కలిసిన వారిలో రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్ ఉన్నారు.

## ఆటో కార్మికులకు రూ. 25 వేలు ఇవ్వాలి

భీమవరం : ఉచిత బస్సు పథకం వల్ల ఆదాయం కోల్పోయిన ఆటో కార్మికులకు కనీసం రూ.25 వేలు ప్రకటించి అమలు చేయాలి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆటో కార్మికుల విస్తృత సమావేశం నాయకులు డి చిన్న అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో కార్మికుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వాసుదేవరావు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రవేశపెట్టిన తర్వాత ఆటో కార్మికులకు ఆదాయాలు తగ్గి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఉన్నత చదువులు చదివిన ఆటో కార్మికులకు ఉపాధి లేక ఆటోలు ద్వారా ఉపాధి పొందుతున్నారని, కూటమి ప్రభుత్వం వారి జీవనోపాధిని దెబ్బతీసిందని విమర్శించారు. ప్రతి ఆటో కార్మికునికీ రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. భీమవరంలో ఆటో కార్మికులకు ఆటో స్టాండ్లు ఏర్పాటు చేయాలన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

## ప్రపంచంలోనే బలమైన ఆర్థిక శక్తి కలిగిన దేశంగా భారత్ ఎదగాలన్న లక్ష్యాన్ని చేరుకోవడంలో తెలంగాణ కూడా భాగస్వామ్యం కావాలని బలంగా ఆకాంక్షిస్తున్న

హైదరాబాద్ నివాస్ న్యూస్

నవంబర్ 18 నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి సంపూర్ణ సహకారం, మద్దతు కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

హైదరాబాద్ లో జరిగిన తెలంగాణ, గుజరాత్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, గోవా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలైన దాద్రా నగర్ హవేలీ, డామన్ అండ్ డ్యూల పట్టణాభివృద్ధి శాఖల మంత్రుల ప్రాంతీయ సదస్సును కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ హాజరై ప్రారంభించారు.

ఈ సదస్సులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దేశం స్వాతంత్ర్యం సాధించి వంద సంవత్సరాల పూర్తి చేసుకునే 2047 నాటికి ప్రపంచంలోనే ఒక గొప్ప దేశంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందిన దేశంగా ముందుకు నడిపించాలని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సంకల్పించిన వికసిత్ భారత్ లక్ష్యాలకు తమ వంతుగా భాగస్వామ్యం కావడానికి తెలంగాణ ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళుతోందని చెప్పారు.

దేశం ప్రగతిలో మెట్రోపాలిటన్ నగరాలు ఎన్నో రకాలుగా తోడ్పాటునందిస్తున్నాయి. దేశంలో వ్యవసాయ రంగంతో పాటు పట్టణీకరణ కూడా చాలా ముఖ్యమైన అంశం. ప్రత్యేకించి మెట్రోపాలిటన్ సిటీల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకమైన పాలసీని తీసుకురావాలి.

బలమైన ఆర్థిక శక్తి కలిగిన దేశంగా ఎదగడంలో 10 శాతం మేరకు తెలంగాణ నుంచి దోహదపడాలని నిర్దేశించాం. ఆ లక్ష్యాల సాధన కోసం తెలంగాణ రైజింగ్ 2047 బృహత్ ప్రణాళికతో ముందుకు వెళుతున్నాం. డిసెంబర్ 9 వ తేదీన ఆ విజన్ డాక్యుమెంట్ ను ప్రజలకు అంకితం చేయబోతున్నాం.

2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తెలంగాణ ఎదగాలని నిర్దేశించుకున్నాం. ఆ లక్ష్యాల




సాధన కోసం రాష్ట్రం తలపెట్టిన ప్రాజెక్టులకు కేంద్రం అనుమతులు మంజూరు చేస్తే మరింత వేగంగా ముందుకు వెళ్లగలం.

హైదరాబాద్ నగరానికి ప్రత్యేకత ఉంది. మిశ్రమ సంస్కృతి, మంచి వాతావరణం కలిగి ఉంటుంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారు హైదరాబాద్ ను రెండో రాజధాని చేయాలన్నారు. ఇప్పుడా ప్రస్తావన విషయానికి వెళ్లను కానీ, అభివృద్ధి విషయంలో తెలంగాణకు కేంద్రం సహకారం, మద్దతు ఉండాలి.

ప్రధానంగా మెట్రో వస్తరణ, మూసీ నది ప్రక్షాళన, నగరానికి గోదావరి జలాల తరలింపు, కాలుష్య నివారణలో భాగంగా ప్రస్తుతం నగరంలో డీజిల్ తో నడుస్తున్న 3 వేల బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెట్టడం, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, సివరేజీ ట్రీట్మెంట్ ప్లాంట్లు వంటి అనేక ప్రాజెక్టులు చేపట్టాం.

దేశంలో ఏర్పడిన జీసీసీల్లో 70 శాతం హైదరాబాద్ లో నెలకొల్పాయి. జీసీసీలు, డేటా సెంటర్లు, ఐటీ, ఫార్మా రంగాల్లో హైదరాబాద్ నగరం ఒక హబ్ గా మారింది. వీటికి అనుగుణంగా ఇప్పుడు 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్నాం. హైదరాబాద్ ను న్యూయార్క్, సింగపూర్, దుబాయ్ లాంటి నగరాలతో పోటీ పడాలని భావిస్తున్నాం.

పెట్టుబడుల కోసం చైనా ప్లస్ 1 గమ్యస్థానాల కోసం దేశాలు అన్వేషిస్తున్న దశలో మెట్రోపాలిటన్ నగరాల్లో ఎయిర్ పోర్టులు, విద్యుత్, నీటి వసతి వంటి మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉంది. కేంద్ర మంత్రి కట్టర్ గారికి ముఖ్యమంత్రి గా చేసిన అనుభవం ఉంది. ముఖ్యమంత్రులకు ఎలాంటి కష్టాలుంటాయో వారికి ప్రత్యేకంగా తెలుసు. అందుకని రాష్ట్రాలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉంది.

దేశ ప్రధానమంత్రి రాష్ట్రాల ముఖ్యమంత్రులకు బడా భాయ్ లాంటి వారే. మెట్రో, మూసీ రివర్ ఫ్రంట్, రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు, తాగునీటి సమస్య, కాలుష్య నియంత్రణ వంటి అనేక విషయాలపై దృష్టిని సారించి రాష్ట్రానికి సహకరించాలి.

రాజకీయాలు చేయాల్సిన సమయంలో రాజకీయాలు మాట్లాడొచ్చు. రాజకీయాలు ఇప్పుడు అసందర్భం. గడిచిన మూడు దశాబ్దాల కాలంలో ప్రభుత్వాలు వేరైనప్పటికీ విధానాలను అమలు చేయడంలో మార్పులేదు. కాకపోతే వాటిని మరింత పదును పెట్టి అమలు చేయడం జరిగింది.” అని ముఖ్యమంత్రి గారు చెప్పారు.

పట్టణాభివృద్ధి విషయంలో ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలన్న అంశంపై పలు రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖల సమావేశం హైదరాబాద్ లో ఏర్పాటు చేసినందుకు కేంద్ర మంత్రి కట్టర్ గారికి అభినందనలు తెలియజేశారు.

ముఖ్యమంత్రి గారి విజ్ఞప్తులపై కేంద్ర మంత్రి ఖట్టర్ గారు సానుకూలంగా స్పదించారు. హైదరాబాద్ మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం అతి త్వరలోనే అనుమతులు మంజూరు చేస్తుందని హామీ ఇచ్చారు.

## ప్రధాని మోదీ పుట్టపర్తి పర్యటన ఏర్పాట్ల కోసం ప్రత్యేక అధికారుల నియామకం

ఏర్పాట్ల పర్యవేక్షణకు ముగ్గురు ఐఏఎస్ అధికారుల నియామకం

సమీప జిల్లాల జేసీ, డిప్యూటీ కలెక్టర్లకు అదనపు బాధ్యతలు

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ

ఏర్పాట్లపై సమీక్ష జరిపిన మంత్రుల కమిటీ

ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్

నవంబర్ 18సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 19న పుట్టపర్తిలో పర్యటించనున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ప్రధాని పర్యటన సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు, రవాణా సౌకర్యాలను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా ముగ్గురు ఐఏఎస్ అధికారులను నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఐఏఎస్ అధికారులు గోపాలకృష్ణ, గోవిందరావు, కల్యాణ్ చక్రవర్తికి పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించింది. ప్రధాని పర్యటన ముగిసే వరకు వీరు పుట్టపర్తిలోనే ఉండి ఏర్పాట్లను సమన్వయం చేస్తారు. వీరితో పాటు సమీప జిల్లాలకు చెందిన ఒక జాయింట్ కలెక్టర్ (జేసీ) మరియు 9 మంది డిప్యూటీ కలెక్టర్లకు కూడా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ నియామకాలకు సంబంధించి ప్రభుత్వ




ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రధాని పర్యటనను విజయవంతం చేసేందుకు అధికార యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టింది. మరోవైపు ఏర్పాట్లపై మంత్రుల బృందం నిన్న సమీక్ష నిర్వహించింది. కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, సవిత, సత్యసాయి శత జయంతి వేడుకల నిర్వహణ నోడల్ అధికారులు ఎంటీ కృష్ణబాబు, వీరపాండియన్ లతో సమీక్షించారు. ప్రధాని మోదీతో పాటు రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, పలువురు ప్రముఖులు బాబా శత జయంతోత్సవాల్లో పాల్గొననున్న నేపథ్యంలో చేపట్టిన ఏర్పాట్లపై సమీక్షించారు.

## విజయవాడ : కానూరు కొత్త ఆటోనగర్‌లో 27 మంది మావోయిస్టులు అరెస్టు.

విజయవాడ నివాస్ న్యూస్

నవంబర్ 18 ఛత్తీస్‌గఢ్‌కు చెందిన 27 మంది మావోయిస్టులు అరెస్టు. కానూరులో అరెస్టయిన మావోయిస్టుల్లో 12 మంది మహిళలు. అరెస్టయిన మావోయిస్టుల్లో నలుగురు కీలక నేతలు. స్థానిక పోలీసుల సాయంతో అరెస్టు చేసిన ఆక్టోపస్ బలగాలు. 4 చోట్ల డంప్‌లు ఏర్పాటు చేసినట్లు పోలీసులకు సమాచారం.. డంప్‌ల స్వాధీనం కోసం గాలిస్తున్న పోలీసులు.



# కార్తీకమాస ప్రత్యేక పూజలో పాల్గొన్న సీఎం చంద్రబాబు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 18**

పూజలో పాల్గొన్న నారా, నందమూరి కుటుంబసభ్యులు.. రుద్రాభిషేకంతో పాటు కొన్ని ప్రత్యేక పూజలు. పూజలో పాల్గొన్న సీఎం చంద్రబాబు, లోకేష్ దంపతులు. భగవంతునికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించాం. రాష్ట్రం అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు సాగాలని.. ప్రజల జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు నెలకొనాలని కోరుకున్నాం. పరమశివుని కరుణాకటాక్షాలు ఉండాలని ప్రార్థించాం : మంత్రి నారా లోకేష్

# బీహార్ సీఎంగా నితీష్ కుమార్ ప్రమాణ స్వీకారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ కు ఆహ్వానం.



**ఢిల్లీ/ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 18**

20వ తేదీన బీహార్ వెళ్లనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్. పాట్నాలో జరిగే నితీష్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో హాజరుకానున్న ఇరువురు నేతలు. బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ తరుపున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్. బీహార్ పారిశ్రామికవేత్తలతో ఏర్పాటు చేసిన పలు సమావేశాల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేష్.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రముఖ గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ కలిశారు.



**హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 18**

ఈ నెల 27 న వివాహం చేసుకోబోతున్న రాహుల్ సిప్లిగంజ్ ముఖ్యమంత్రి ని కలిసి వివాహ శుభకార్యానికి ఆహ్వానించారు.

# ప్రదాని నరేంద్ర మోదీ ట్వీట్



**ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 18**

రేపు నవంబర్ 19న పుట్టపర్తి లో జరగబోయే శ్రీ సత్యసాయి బాబా గారి జన్మ శతాబ్ది ఉత్సవాలకు హాజరవడానికి ఎదురుచూస్తున్నాను. ఆయన జీవితం, సమాజ సేవ పట్ల అచంచల నిబద్ధత, ఆధ్యాత్మిక విలువల ద్వారా సమాజానికి మార్గదర్శకత్వం అందించిన తీరు తరతరాలకు ప్రేరణగా నిలుస్తూనే ఉంది. సత్యసాయి బాబా గారితో వివిధ సందర్భాల్లో కలుసుకునే అదృష్టం నాకు లభించింది. ఆయన మాటలు, ఉపదేశాలు, మానవతా సందేశాలు ఎల్లప్పుడూ నా మనసులో వెలుగునింపాయి. మా ఆ అనుభూతులలో కొన్ని క్షణాలు.

# తేమ సాకుతో తిరస్కరణ

ప్రత్తిపాడు : పత్తిని అమ్ముకోవడానికి నానా తంటాలు పడిన కొనుగోలు కేంద్రానికి పంటను తెచ్చిన రైతులు చివరికి బయ్యర్ల తీరువల్ల వెనుదిరుగుతున్నారు. ఎమ్మెల్యే వచ్చి సిసిఐ అధికారులతో మాట్లాడిన ఫలితం లేకపోయింది. వివరాల ప్రకారం.. మండలంలోని కోయవారిపాలెంలోని శివసాయి టిఎంటి కాటన్ మిల్లులో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చోడవరానికి చెందిన రైతులు రెండు ట్రాక్టర్లలో పత్తిని తీసుకుని మంగళవారం ఉదయం 8 గంటలకు వచ్చారు. వీరి వివరాలు సిబ్బంది నమోదు చేసుకోగా పత్తిని 11 గంటలకు పరిశీలించిన

# రేపు కడప జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన..




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 18**

కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రికి చంద్రబాబు.. అన్నదాత సుఖీభవ– పీఎం కిసాన్ కార్యక్రమంలో పాల్గొననున్న ఏపీ సీఎం.. మధ్యాహ్నం 1 గంటకు హెలికాప్టర్‌లో పెండ్లిమర్రికి చేరుకోనున్న చంద్రబాబు.. వెల్లటూరులోని మన గ్రోమోర్ ఎరువుల కేంద్రాన్ని పరిశీలించనున్న సీఎం చంద్రబాబు.. మధ్యాహ్నం 1:40 గంటలకు పెండ్లిమర్రిలో ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం.. సాయంత్రం 4:20 గంటలకు చిన్నదొరపల్లెలో రైతులతో చంద్రబాబు ముఖాముఖి.. సాయంత్రం 6 గంటలకు కడప ఎయిర్‌పోర్టు నుంచి విజయవాడకు వెళ్లనున్న చంద్రబాబు..

# నాంపల్లి కోర్టు హైదరాబాద్ రానున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 18**

ఎల్లుండి హైదరాబాద్ కు ఏపీ మాజీ సీఎం వైఎస్ జ30గన్.. నాంపల్లిలోని సీబీఐ కోర్టులో హాజరయ్యేందుకు రానున్న జగన్.. ఉదయం 11: 30 గంటలకు నాంపల్లి సీబీఐ కోర్టులో హాజరుకానున్న జగన్..

# మహిళా జర్నలిస్టులపై ఆన్‌లైన్‌లో వస్తున్న బెదిరింపులు, దుర్భాషలపై కఠిన చర్యలు తీసుకుంటామని నగర పోలీసు కమిషనర్ వి.సి. సజ్జనార్ హామీ ఇచ్చారు.

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

నవంబర్ 18 స్వతంత్ర జర్నలిస్టు తులసి చందు సహా పలువురు మహిళా జర్నలిస్టులు మంగళవారం కమిషనర్‌కు ఫిర్యాదు సమర్పించారు. తమపై జరుగుతున్న నిరంతర ట్రోలింగ్, వేధింపులు, బెదిరింపులు, అసభ్య దాడుల వివరాలను వారు అందించారు.

ట్రోలింగ్ వీడియోలు చూపించిన జర్నలిస్టులు

జర్నలిస్టుల ప్రతినిధి బృందం ట్రోలింగ్ స్వరూపాన్ని చూపించే అనేక వీడియోలను కమిషనర్‌కు ప్లే చేసి చూపించింది. పలు సోషల్ మీడియా హ్యాండిల్లు నిరంతరం విద్వేష వ్యాఖ్యలు, అసభ్య పోస్టులు, దాడులు చేస్తూ మహిళా జర్నలిస్టులను అవమానించాలని, భయపెట్టాలని చూస్తున్నాయని వారు తెలిపారు.

సజ్జనార్ అందుబాటులో ఉన్న లింకులు, స్క్రీన్‌షాట్లు, వీడియోలను తన కార్యాలయానికి ఇవ్వాలని కోరారు. “చర్యలు తీసుకుంటాం. మీరు త్వరలో చూస్తారు. చర్యల తర్వాత మళ్లీ మాట్లాడుతాను,” అని ఆయన జర్నలిస్టులకు చెప్పినట్లు తెలుస్తోంది.

‘బెదిరింపులు – దూషణలు సమన్వయంగా జరుగుతున్నాయి’




రాతపూర్వకంగా ఇచ్చిన ఫిర్యాదులో మహిళా జర్నలిస్టులు తమపై “క్రమబద్ధమైన ఆన్‌లైన్ వేధింపుల ధోరణి” కొనసాగుతోందని తెలిపారు. కొన్ని హ్యాండిల్లు, ఉద్దేశపూర్వకంగా అసభ్య వ్యాఖ్యలు, ప్రాణహానికర బెదిరింపులు, అవహేళనాత్మక పోస్టులు, వీడియోలు షేర్ చేస్తున్నాయని చెప్పారు. తమ నివాస చిరునామాలు తెలుసునని కొందరు బహిరంగంగా చెప్పిన విషయాన్ని కూడా వారు ఫిర్యాదులో చేర్చారు.

ఈ ట్రోలింగ్ భయం కలిగించడం, తమ వృత్తిపరమైన పనిని అడ్డుకోవడమే లక్ష్యంగా కనిపిస్తోందని వారు పేర్కొన్నారు. విద్వేషపూరిత, మతపరమైన ఉద్రిక్తత కలిగించే కంటెంట్‌ను కూడా ఈ హ్యాండిల్లు విస్తృతంగా పోస్ట్ చేస్తున్నాయని తెలిపారు.

సంబంధిత హ్యాండిల్లు, వ్యక్తులపై దర్యాప్తు చేసి, ఐపీసీ, ఐటీ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఆన్‌లైన్ – భౌతిక రక్షణను కల్పించాలని కోరారు. ఈ వేధింపులు మీడియా స్వేచ్ఛపై దాడి మాత్రమేనని, మహిళా జర్నలిస్టుల గౌరవాన్ని దెబ్బతీస్తున్నాయని చెప్పారు. హైదరాబాద్ సిటీ పోలీసులు సమర్పించిన సమాచారాన్ని పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టనున్నారు.

# రేపు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

నవంబర్ 18 నెక్లెస్ రోడ్ లో మధ్యాహ్నం 12 గంటలకు ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభించనున్న సీఎం కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని నిర్ణయం అర్హులైన ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీర అందించాలని నిర్ణయం రేపు సెక్రటేరియట్ నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలతో మాట్లాడనున్న సీఎం అనంతరం గ్రామీణ ప్రాంతాల్లో మొదలు కానున్న ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియ చీరల ఉత్పత్తి ఆలస్యం అవుతున్న నేపథ్యంలో ఉత్పత్తికి అనుగుణంగా రెండు దశలుగా చీరల పంపిణీ చేపట్టాలని నిర్ణయం. తొలి



దశలో గ్రామీణ ప్రాంతాల్లో చీరలను పంపిణీ. రేపటి నుంచి డిసెంబరు 9 తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం వరకు గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ రెండవ దశలో మార్చి 1నుంచి మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం వరకు పట్టణ ప్రాంతాల్లో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చీరల నాణ్యత విషయంలో రాజీపడకుండా పారదర్శకంగా పంపిణీ పూర్తి చేయాలని అధికారులకు సూచించిన సీఎం.

# ఎనిమిది నెలల నిర్లక్ష్యం ఒక ఇంటి నంబర్ కోసం ప్రజారోధం

## మంత్రి సీతక్క తక్షణ స్పందిస్తారా? ప్రజల్లో ఉత్కంఠ

**ములుగు జిల్లా ప్రతినిధి నివాస్ న్యూస్**

నవంబర్ 18 ములు బిసిగు జిల్లా ు నూగురు వెంకటాపురం గ్రామంలో ప్రముఖ న్యూస్ పేపర్ ఎడిటర్ చేసిన యదార్థమైన దరఖాస్తు ఏప్రిల్ 15న వచ్చినప్పటికీ, ఇప్పటివరకు (నవంబర్ 18) కూడా ఇంటి (హౌస్) నంబర్ కల్పించని విషయమై కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ కార్యదర్శి నుండి డివిజనల్ పంచాయితీ ఆఫీసర్ మరియు జిల్లా పంచాయతీ ఆఫీసర్ వరకూ అనేకసార్లు కలిసినా రాష్ట్రం ‘‘రేవిస్తాం ు వ్యావ్ ఇస్తాం’’ అన్న మాటలే రాబోతున్నాయిబీ కానీ ఆ పని ఎక్కడా నిలిచారు.

ఎనిమిది నెలల కాలయాపన ు బాధితుని మానసిక వేదన

ఒక చిన్న ఫైల్ ు హౌస్ నంబర్ కోసం దరఖాస్తు పెట్టినప్పటి నుంచి దాదాపు ఎనిమిది నెలలు వెనక్కిరాకుండా పోవడంతో బాధితుడు మానసికంగా తీవ్రంగా వణుకుతున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. స్థానికులు, విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాలు మరియు జర్నలిస్టు సంఘాలు ఇదే విషయాన్ని ప్రశ్నిస్తున్నాయి ు ఇంత చిన్న వ్యవహారం ఎందుకు నిశ్చలంగా ఉందో ఎందుకు ఫైల్ కదలట్లేదో?

ముడుపుల ఆరోపణలు ు అధికారుల నిశ్చలతపై అభ్యంతరాలు

కాలనీవాసులు సంబంధిత అధికారులపై ముడుపులు తీసుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కానీ ఇవన్ని పక్కసార్లు వినిపించే ఆరోపణలేనని మాత్రమే కాదు, స్థానికుగా కార్యదర్శి ప్రవీణ్‌ను కూడా ప్రజలు నేరుగా ప్రశ్నించినప్పటికీ నిర్ణీత చర్యలు తీసుకోకుండా ఫైలు కాలేయంగానే నిలిపివేయబోతున్నట్టు భావిస్తున్నారు. అధికారులు ఇదివరకు ములుగు అదిషనల్ కలెక్టర్‌కు ఫోన్ల ద్వారా వివిధ సార్లు వివరించినా, ఫలితంగా ఏమాత్రం పరిష్కారం రాలేదు ు ఈ విషయంలో అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వర్ధిల్లింది.

సబ్ కలెక్టర్, అదిషనల్ కలెక్టర్ హామీలు ు ముగిలిన మాటలు

ములుగు జిల్లా సబ్ కలెక్టర్ ఎదుట కూడా బాధితుడి వాదన వినిపించినప్పటికీ “చర్య తీసుకుంటాం” అన్న హామీ మించలేదు. అదిషనల్ కలెక్టర్ ఫోన్ కాల్స్, పంచాయతీరాజ్ అధికారులు తీర్మానాలు కూడా రావడం లేదనే స్థానికుల ఆరోపణ. ఫైల్ ‘మూవ్’ కాలేదనీ, ఏ విషయం తెలిపకపోవటమే అధికారుల పై సంకుచిత నమ్మకాన్ని రుపొందిస్తుంది.

ప్రజల ప్రశ్న ు “మంత్రి ఉన్నట్టా? లేనట్టా?”

పంచాయతీరాజ్ మంత్రిగా ములుగు పరిధిలోని సీతక్క పాటు వైపు ప్రజల ఆలోచన ఎట్లుంది? ప్రజలు అడుగుతున్నారు ు ఒక సాధారణ హౌస్ నంబర్ ఇచ్చే విషయంలోనూ ఎనిమిది నెలల నిర్లక్ష్యం ఉంటే, మంత్రివర్యులు బాధ్యత తీసే అవకాశముందా లేదా అంటూ ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారనే విషయం స్పష్టం అవుతోంది.

ప్రజల, సంఘాల డిమాండ్

అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టు యూనియన్, స్థానిక కాలనీవాసులు, విద్యార్థి సంఘాలు, ఇతర ప్రజాసంఘాలు ు అన్ని కలిసి ఇదే డిమాండ్ చేస్తున్నారు:


“ఈ కేసును తక్షణ విచారించాలి. సంబంధిత అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకుని బాధితుని వెంటనే న్యాయం చేయాలి.”

అవినీతిని అడ్డుకునే మార్గం ు పరిపాలనలో దృష్టి తప్పనీయం

ఫైళ్లో నిలిచిపోయే అనేక సమస్యలు నిర్లక్ష్యానికి, కొందరు అధికారుల నైపుణ్య లోపానికి పక్కాగా సంకేతంగా నిలుస్తున్నాయి. చిన్న అనుమతులూ, నోడ్స్ లాంటి విషయాలే ప్రజల జీవనానికి సంబంధించినవిగా ఉంటే వాటిపై అనవసర ఆలస్యం, విచారణలో చుక్కలు చూపకపోవటం స్వభావికంగా ఉండదు.

ఎవరి వల్ల ఫైల్ నిలిచింది? ు నిజమైన పరిశోధన అవసరం

ప్రజలు అనుమానిస్తున్న అంశం స్పష్టమే ు ఫైల్ కదలకపోవడం వల్ల ఎవరో చేతివాటం తీసుకోవచ్చుననే శంక. ఇది నిర్ధారించేందుకు పంచాయతీరాజ్ శాఖ, జిల్లా వ్యవస్థ ఒక పారదర్శక విచారణను నిర్వహించి తక్షణ


Date 15/4/2025

విషయం: ఇంటి పన్ను ఇచ్చుట కొరకై...!

అయ్యా..!

Cell: 97058528

చర్యలు తీసుకోవాలి.

సమాజానికి ఒక సందేశం

జనప్రతినిధుల పని ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి. పంచాయతీ వ్యవస్థలో ఒక్క చిన్న ఫైల్ కూడా నెలలుగా నిలుచుకుంటే, అది ప్రజాస్వామ్యానికి సైద్ధాంతిక దెబ్బే. ఇప్పుడు ములుగు ప్రజలు, సంఘాలు, మరియు మీడియా ఒకే ఒక మాట గురించి ముడిపడున్నారు ు సీతక్క స్పందిస్తారా లేదా?

“ఈ సమస్యకు త్వరిత పరిష్కారం కావాలి ు లేకపోతే ప్రజల ఆగ్రహం మరింత పెరుగుతుంది.”

వేమన పదం (సందర్భానికి)

“వేణు కావలెను వాడికి వాడిచేత,
దేవుడే తాలూకు పనినతడు పొందును.” శ్రీశ్రీ వేమన

## చిత్తూరు రేపు కుప్పంలో నారా భువనేశ్వరి పర్యటన.




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 18

నాలుగు రోజులపాటు పర్యటించనున్న నారా భువనేశ్వరి. మహిళలతో ముఖాముఖికానున్న నారా భువనేశ్వరి. డీకేపల్లిలో కృష్ణా జలాలకు హారతి ఇవ్వనున్న భువనేశ్వరి.

## రాయలసీమ 97వ ఆత్మగౌరవ దినోత్సవం.

**నిరుద్యోగుల సమక్షంలో కేక్ కట్ చేపించిన రాయలసీమ ఉద్యమ యువ నాయకులు సీమ కృష్ణ రాథోడ్,రవికుమార్.**




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 18

కర్నూలు:-కర్నూలు బిర్లా కాంపౌండ్ లోని విజేత కోచింగ్ సెంటర్లో 97వ రాయలసీమ నామకరణ ఆత్మగౌరవ దినోత్సవం సందర్భంగా నిరుద్యోగుల సమక్షంలో మంగళవారం రాయలసీమ ఉద్యమ నాయకులు సీమ కృష్ణ రాథోడ్,రవికుమార్ కేక్ కట్ చేపించడం జరిగింది . ఈ సందర్భంగా రాయలసీమ విద్యార్థి సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు సీమ కృష్ణ రాథోడ్, రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రవికుమార్ మాట్లాడుతూ 1928 నవంబరు 17- 18 తేదీల్లో నంద్యాలలో జరిగిన ఆంధ్రమహాసభలో "దత్తమండలం"కు బదులుగా "రాయలసీమ" అనే పేరును ప్రతిపాదించడం చారిత్రక ఘట్టంగా నిలిచిందన్నారు. 1928 నవంబరు 18 ఉదయం జరిగిన ప్రథమ దత్తమండల సమావేశంలో అనంతపురం కాలేజీ అధ్యాపకుడు చిలుకూరి నారాయణరావు ఈ ప్రాంతానికి "రాయలసీమ" అనే పేరు మరింత గౌరవప్రదమని ప్రతిపాదించారు. సెప్టెంబర్ 8, 1928న ఆయన రచించిన "దత్త" గేయంలో ఈ నేల దత్త కాదు, మహత్తమమైన సీమ అని వర్ణించారు. చరిత్రలో "రాయలసీమ" అనే పదం మొదటగా మట్ల అనంతభూపాలుడి ఆస్థానంలోని "అభిషిక్తరాఘవీయం" కావ్యంలో కనిపించినట్లు తెలియజేశారన్నారు. సీమ వాసులు ఏకగ్రీవంగా ఆమోదించడంతో ప్రాంతానికి శాశ్వతంగా 'రాయలసీమ' అనే పేరు ఏర్పడిందన్నారు. ఈ పేరు ప్రచారంలోకి రావడానికి పప్పూరు రామచార్యులు తన పత్రిక శ్రీ సాధన ద్వారా టార్గెన్ వాయిస్ ఆఫ్ ద రాయలసీమగా ప్రధాన పాత్ర పోషించారన్నారు. రాయలసీమ హక్కుల కోసం నీళ్లు నిధులు నియామకలకై పోరాటం కొనసాగుతుందని అన్నారు.

## ఉద్యోగాల పేరిట రాయలసీమలో భారీ మోసం.




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ నవంబర్ 18

వెల్త్ అండ్ హెల్త్ సంస్థ నిర్వాహకులను అరెస్టు చేసిన ఆళ్లగడ్డ పోలీసులు.. నిర్వాహకులు రాజారెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, వీరారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి అరెస్ట్. ఉద్యోగం కావాలంటే రూ. 3 లక్షలు డిపాజిట్ చేయాలని నిబంధన.. నెలకు 40 వేలు జీతం ఇస్తామని నిరుద్యోగులకు గాలం. కడప, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో ఉద్యోగాల పేరిట భారీ మోసం.. దాదాపు 1200 మంది నుండి డిపాజిట్లు వసూలు చేసిన నిందితులు. కొన్ని నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో ఆందోళనకు దిగిన బాధితులు.. నిందితులను అరెస్టు చేసిన ఆళ్లగడ్డ పోలీసులు.


## హైదరాబాద్ నగరంలోని పిస్తా హౌస్, షా గౌస్ హొటళ్లలో ఐటీ రైడ్స్




హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 18

ఉదయం నుండి 15 చోట్ల ప్రముఖ హొటల్స్ చైర్మన్లు, డైరెక్టర్ల నివాసాల్లో కొనసాగుతున్న ఐటీ సోదాలు.

## అమరావతి పరకామణి చోరీ కేసులో ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు.




అమరావతి నివాస్ న్యూస్ నవంబర్ 18

సతీష్‌కుమార్ మృతి కేసులో నిందితుడు రవికుమార్, ఇతర సాక్షులకు భద్రత కల్పించాలని హైకోర్టు ఆదేశం. సీఐడీ అధికారులు కేసును దర్యాప్తు చేసేందుకు అనుమతించాలని సీఐడీ డీజీ మెమో దాఖలు.. అందుకు అంగీకరించిన న్యాయస్థానం. తదుపరి విచారణ డిసెంబర్ 2కి వాయిదా. సతీష్‌కుమార్ అసహజ మరణ వార్తతో షాక్ అయ్యాం : ఏపీ హైకోర్టు

## అమరావతి వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సత్యకుమార్ సమీక్ష.



అమరావతి నివాస్ న్యూస్ నవంబర్ 18

వైద్యులు, ఆసుపత్రుల పనితీరుపై సుదీర్ఘంగా సమీక్షించిన మంత్రి సత్యకుమార్.. ఉన్నతాధికారులకు కీలక ఆదేశాలు జారీచేసిన మంత్రి సత్యకుమార్. ఆసుపత్రుల్లో కొందరు ప్రభుత్వ వైద్యుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి.. వైద్యులు రోజుకు ఎంతమంది రోగులకు చికిత్సలు అందిస్తున్నారని ప్రశ్నించిన మంత్రి. ఆసుపత్రుల్లో వైద్యులు ఉండట్లేదని తన దృష్టికి నిత్యం వస్తున్నట్లు తెలిపిన మంత్రి.. బోధన, జిల్లా సామాజిక, ప్రాంతీయ ఆసుపత్రుల్లో ఫిర్యాదులు వస్తున్నాయన్న మంత్రి. గైర్హాజరయితే రోగులకు వైద్య సేవలు ఎలా అందుతాయని ప్రశ్నించిన మంత్రి.. ప్రతిరోజు ఎందరు రోగులకు ఓపి చూస్తున్నారో నివేదించాలని ఆదేశం. విధుల్లో అలక్ష్యంగా వ్యవహరించే వైద్యులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆదేశం.. బాగా పనిచేసే వారిని ప్రోత్సహించే విధానాన్ని ప్రవేశపెట్టాలని మంత్రి ఆదేశం. బోధన ఆసుపత్రుల్లో అడ్మినిస్ట్రేటర్ల పనితీరు సంతృప్తికరంగా లేదన్న మంత్రి సత్యకుమార్.

## ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన జాడి సమ్మయ్య మృతి చెందగా



ఏ టురు నాగారం మండలం నివాసం న్యూస్ నవంబర్ 18 మంత్రి ధనసరి సీతక్క ఆదేశాలమేరకు,జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనలమేరకు... బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న,మండల అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో జాడి సమ్మయ్య పార్థివాదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి కాంగ్రెస్ పార్టీ తరుపున అండగా ఉంటామని తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు... ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్సవడ్ల వెంకన్న,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, టౌన్ అధ్యక్షుడు ఎండీ సులేమాన్,మండల నాయకులు ఉమ్మనేని రమేష్,గంపల శివ కుమార్,వావిలాల సాంబశివరావు, సునరికాని శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పోలీస్ శాఖలో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు!

హైదరాబాద్ నివాస్ న్యూస్ నవంబర్ 18

తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ మరో ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసింది. 2025 సంవత్సరానికి సంబంధించి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ లో ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద వివిధ విభాగాల్లో మొత్తం 60 పోస్టులను భర్తీ చేయనున్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఎవ రైనా ఆన్‌లైన్ విధానంలో నవంబర్ 27, 2025వ తేదీ నుంచి దరఖాస్తు చేసుకోవచ్చు



పోస్టుల వివరాలు.....

సైంటిఫిక్ ఆఫీసర్ పోస్టులు మొత్తం 10 వరకు ఉన్నాయి

ఇందులో..

సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజికల్/జనరల్) పోస్టులు: 2

సైంటిఫిక్ ఆఫీసర్ (కెమికల్) పోస్టులు: 3

సైంటిఫిక్ ఆఫీసర్ (బయోలజీ/సెరాలజీ) పోస్టులు: 3

సైంటిఫిక్ ఆఫీసర్ (కంప్యూటర్స్) పోస్టులు: 2

సైంటిఫిక్ అసిస్టెంట్ పోస్టులు: 32

ఇందులో..

సైంటిఫిక్ అసిస్టెంట్ (ఫిజికల్/జనరల్) పోస్టులు: 5

సైంటిఫిక్ అసిస్టెంట్ (కెమికల్) పోస్టులు: 10

సైంటిఫిక్ అసిస్టెంట్ (బయోలజీ/సెరాలజీ) పోస్టులు: 10

సైంటిఫిక్ అసిస్టెంట్ (కంప్యూటర్స్) పోస్టులు: 7

ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు: 17

ఇందులో..

ల్యాబ్ టెక్నీషియన్ (ఫిజికల్/జనరల్) పోస్టులు: 2

ల్యాబ్ టెక్నీషియన్ (కెమికల్) పోస్టులు: 6

ల్యాబ్ టెక్నీషియన్ (బయోలజీ/సెరాలజీ) పోస్టులు: 4

ల్యాబ్ టెక్నీషియన్ (కంప్యూటర్స్) పోస్టులు: 5

ల్యాబొరేటరీ అటెండెంట్ పోస్టులు: 1

పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ/బైపీసీ, ఎంఏ/బీఎస్సీ/ఎంఎస్సీ/ఎంటెక్/ఎంసీఏ/బీఎస్సీ ఉత్తీర్ణత పొంది ఉండాలి. అలాగే సంబంధిత పనిలో అనుభవం కలిగి ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి జులై 1, 2025 నాటికి 18 నుంచి 34 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ/ఎస్టీ/బీసీ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఐదేళ్లు, ఎక్స్‌సర్వీస్‌మెన్ లకు మూడేళ్లు, దివ్యాంగు లకు పదేళ్ల వరకు, తెలం గాణ ప్రభుత్వ ఉద్యోగులకు ఐదేళ్ల వరకు వయసులో సడలింపు ఉంటుంది.

ఈ అర్హతలున్న వారు ఎవరైనా ఆన్‌లైన్ విధానంలో డిసెంబర్ 15, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు కింద సైంటిఫిక్ ఆఫీసర్, సైంటిఫిక్ అసిస్టెంట్ పోస్టులకు రూ.2,000, ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు రూ.1000 చొప్పున చెల్లించాలి. ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు జనరల్ అభ్యర్థులు రూ.1200, ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులు రూ.600 చెల్లించాలి.

ల్యాబ్ అటెండెంట్ పోస్టు లకు జనరల్ అభ్యర్థులు రూ.1000. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు రూ.500 చొప్పున చెల్లించాలి. రాత పరీక్ష ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ఎంపికైన వారికి సైంటిఫిక్ ఆఫీసర్ పోస్టులకు రూ.45,960 నుంచి రూ,1,24,150 వరకు, సైంటిఫిక్ అసిస్టెంట్ పోస్టులకు రూ.42,300 నుంచి రూ.1,15,270, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులకు రూ24,280 నుంచి రూ.72,850 వరకు, ల్యాబ్ అటెండెంట్ పోస్టులకు రూ.20,280 నుంచి రూ.62,110 వరకు జీతంగా చెల్లిస్తారు.

## ఐ బొమ్మ కేసులో సంచలన విషయాలు రంగంలోకి ఈడీ




హైదరాబాద్, నివాస్ న్యూస్ నవంబర్ 18

'ఐ బొమ్మ' కేసులోకి ఈడీ ఎంటర్ అవుతోంది. దీనికి సంబంధించి హైదరాబాద్ సీపీకి ఈడీ లేఖ రాసింది. ఐ బొమ్మ కేసులో మనీ లాండరింగ్ జరిగినట్టు ఈడీ అనుమానం వ్యక్తం చేస్తోంది. ఈ కేసుకి సంబంధించిన వివరాలు ఇవ్వాలని ఈడీ రాసిన లేఖలో పేర్కొంది. ఇప్పటికే %×దీూవీహీూ% యజమాని ఇమ్మడి రవి, అలియాస్ ఐబొమ్మ రవి బ్యాంక్ ఖాతా నుంచి రూ.3.5 కోట్లు ఫ్రీజ్ చేసిన పోలీసులు.. విదేశీ బ్యాంక్ అకౌంట్ల నుంచి పెద్దమొత్తంలో రవి ఖాతాకు నిధులు బదిలీ అయినట్టు భావిస్తున్నారు. నెలకు రూ.15లక్షలు క్రిప్టో వాలెట్ నుంచి రవి %చీ=జు% ఖాతాకు బదిలీ అయినట్టు తెలుస్తోంది. వీటిపై ఈడీ దర్యాప్తు చేయనుంది. మరోవైపు.. ఈ కేసుకి సంబంధించిన రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.

ఐ బొమ్మ రవి రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు :-

ఐ బొమ్మ రవి నేరాన్ని అంగీకరించినట్లు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్న పోలీసులు

ఐ బొమ్మ, బప్పం టీవీ పేరు మీద 17 వెబ్సైట్లు నిర్వహించిన ఐబొమ్మ రవి

క్రిప్టో కరెన్సీ వాలెట్ నుంచి రవి ఎన్నారై ఖాతాలకు నగదు బదిలీ

ఐబొమ్మ రవిని పట్టించిన రెండు డొమైన్లు

ఒక డొమైన్ అమెరికాలో.. మరొక డొమైన్ అమీర్పేట్‌లో రిజిస్టర్ చేసిన రవి

విదేశీ పౌరసత్వం తీసుకున్న ఐ బొమ్మ రవి

దేశ డిజిటల్ భద్రతకు రవి ప్రమాదకరం

ఐ బొమ్మ రవి రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు వెల్లడి

పైరసీ ద్వారా కోట్ల రూపాయలు సంపాదించాడంటూ పేర్కొన్న పోలీసులు

17 వెబ్సైట్లు నిర్వహించిన ఐ బొమ్మ రవి

క్రిప్టో కరెన్సీ వాలెట్ నుంచి రవి ఎన్నారై ఖాతాకు నిధులు బదిలీ

ఐ బొమ్మకు, బెట్టింగ్ సైట్లకు మధ్య ట్రాఫిక్ డొమైన్లు ఏర్పాటు చేసినట్లు గుర్తింపు..

## శంషాబాద్‌లో తీవ్ర విషాదం

హైదరాబాద్ నివాస్ న్యూస్

నవంబర్ 18 8 నెలల గర్భిణీ మహిళ కడుపులో కవల పిల్లలు మృతి, చికిత్స పొందుతూ మహిళ మృతి భార్య పిల్లల మరణం తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న భర్త హైదరాబాద్ - శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఉద్యోగం చేస్తూ భార్యతో కలిసి సమీపంలోని సామ ఎన్‌క్లేవ్లో నివాసం ఉంటున్న కడప జిల్లాకు చెందిన విజయ్ - శ్రావ్య దంపతులు పెళ్లి అయ్యి ఏడాది గడుస్తున్నా పిల్లలు పుట్టకపోవడంతో, ఐవీఎఫ్ ద్వారా పిల్లలను కనాలని నిర్ణయించుకున్న దంపతులు 8 నెలల గర్భిణిగా ఉన్న శ్రావ్యకు ఒక్కసారిగా కడుపు నొప్పి రావడంతో, తన తల్లితో కలిసి అత్తాపూర్



సమీపంలో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లగా, కడుపులో ఉన్న కవల పిల్లలు చనిపోయినట్లు నిర్ధారించిన వైద్యులు శ్రావ్యకు కూడా మెరుగైన చికిత్స చేయించాలని వైద్యులు సూచించడంతో, గుడిమల్కాపూర్ ప్రాంతంలోని మైత్రి అనే ప్రైవేటు ఆసుపత్రికి తరలించిన కుటుంబ సభ్యులు